క్లుప్తంగా

పనులు ప్రారంభం



నెక్కొండ : మండల కేంద్రంలో గృహలక్ష్మి పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు షేక్ అప్సర, రామారపు స్వరూప, మహ్మద్ రజియా, మహ్మద్ షాహీన్, చిదురాల మాధవి ఇంటి నిర్మాణ పనులను పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్ ఆదివారం ప్రారంభించారు.

నియామకం

నర్సంపేట : ఖానాపురం మండల ఎస్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా అనిల్ రాథోడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడిగా అజ్మీరా రాజును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు జయ్యరపు అఖిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్ నియామక పత్రాలను అందజేశారు.

నిధులు మంజూరు చేయాలి

చెన్నారావుపేట : పద్మశాలీలకు కమ్యూనిటీ, ఫంక్షన్‌హాల్, మార్కండేయ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ జవాను చింతికింది శివకృష్ణ ఆదివారం డిమాండ్ చేశారు. మండలంలోని ఉప్పరపల్లిలో పద్మశాలీ సంఘ అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవ చూపాలన్నారు.

సభకు తరలిన ముదిరాజ్‌లు



చెన్నారావుపేట / రాయపర్తి: పరకాలలో నిర్వహించిన ముదిరాజ్ సింహగర్జన సభకు మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు ఆదివారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. బోనగిరి స్వామి, పెద్దలు ముత్యం యాకయ్య, పెద్దమ్మల రాజేందర్, ముత్యం వీరస్వామి, సాంబరావు, భద్రయ్య, శ్రీను, రాజు, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

గౌడ గర్జనకు తరలిన గీతకార్మికులు




సంగెం/ రాయపర్తి: హనుమకొండలో నిర్వహించిన గౌడ గర్జనకు ఆదివారం సంగెం, రాయపర్తి మండలాల నుంచి అధికసంఖ్యలో గీతకార్మికులు తరలివెళ్లారు. సంగెం మండల అధ్యక్షుడు దొమ్మాటి సంపత్‌గౌడ్, నాయకులు పూజారి గోవర్ధన్, పులి వీరస్వామి, జనగాం రమేశ్, కత్తి రమేశ్, బుచ్చయ్య పాల్గొన్నారు.

విగ్రహ ఆవిష్కరణ

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన సొసైటీ మాజీ చైర్మన్ ముద్దంగుల ఐలయ్య విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు. కాగా ఆదివారం విగ్రహాన్ని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఉమాఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ కవిత, ఇరుకు దేవేందర్‌రావు, యాదగిరిరావు, ఊడుగుల రాజు, సంపత్, సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నల్లబెల్లి : ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరుగుతున్న ఆర్యవైశ్య గర్జన మహాసభకు తరలి వెళ్తున్న వాహనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన ఉద్యమంలో రాజకీయలకతీతంగా సమష్టిగా సాగాలని కోరారు.ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన ఉద్యమంలో రాజకీయలకతీతంగా సమష్టిగా సాగాలని కోరారు. నీల వెంకటేశ్వర్లు, గంగిశెట్టి శ్రీనివాస్, నాగభూషణ్, మురికి మనోహర్, రవీందర్, ఎలగందుల పూర్ణచందర శివరాత్రి శ్రీనివాస్, నీల శ్రీనివాస్, పుల్లూరి శివప్రసాద్, మల్యాల శివకుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిట్స్‌తో కూలీ మృతి

గీసుకొండ : కొమ్మాల శివారులో కాల్వ పని కోసం వచ్చిన కూలికి శనివారం ఫిట్స్ వచ్చింది. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతి చెందాడు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతపల్లి గంగారానికి చెందిన షేక్ అన్వర్‌పాషా(32) కొమ్మాలలో కాల్వ పనిచేస్తున్న మిత్రుడి వద్దకు పని కోసం వెళ్లాడు. ఫిట్స్ వచ్చి చనిపోయాడని మృతుడి మేనమామ షేక్ సాదిక్‌పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ సీఐ రామకృష్ణ తెలిపారు.

అడుగడుగునా గుంతలు

- ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా?
- అధ్వానంగా వరంగల్–మహబూబాబాద్ రోడ్డు
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- మరమ్మతులు చేయించాలని వేడుకోలు



గుంతలుగా మారిన గవిచర్ల- తీగరాజుపల్లి రోడ్డు

సంగెం : గుంతల రోడ్డుపై ప్రయాణం అంటే వాహనదారులు భయపడుతున్నారు.. బీటీ రోడ్డు రెన్యూవల్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అడుగడుగునా గుంతలు తేలి ప్రమాదభరితంగా మారింది.. కాగా, అధికారుల పర్యవేక్షణ లోపం.. కాంట్రాక్టర్లకు వరంగా మారగా ప్రయాణికుల ప్రాణసంకటంగా పరిణమిస్తోంది.వరంగల్–మహబూబాబాద్ ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి సంగెం మండల పరిధిలోని ఆశాలపల్లి, గవిచర్ల, తీగరాజుపల్లి గ్రామాల మధ్యలో అడుగడుగునా గుంతలు తేలి అధ్వానంగా తయారైంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. డబుల్ బీటీ రోడ్‌కు రెన్యూవల్ బీటీ వేసినప్పటికీ నాణ్యతా ప్రమాణాలు చేపట్టకపోవడంతో వేసిన కొంత కాలం నుంచి గుంతలు ఏర్పడుతున్నాయి. చిన్న గుంతలు పెద్దవిగా మారడంతో వాహన చోదకులు అదుపు తప్పి పడిపోయి ప్రమాదాలబారీన పడుతున్నారు. గతంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో గవిచర్ల–ఆశాలపల్లి మధ్యలో గుంతలుగా మారిన రోడ్డును అధికారులు పట్టించుకోలేదు. తిరిగి గుంతలు ఏర్పడిన చోటనే ప్యాచ్ వర్కు సైతం నాణ్యతగా వేయకపోవడంతో మళ్లీ అదే చోట భారీ గుంతలు పడ్డాయి. ఆర్అండ్‌బీ డబుల్ రోడ్ కావడంతో సహజంగా ప్రయాణికులు కాస్త వేగంగా వెళ్తుంటారు. ఇంతమంది గాయపడుతున్నా ఆర్ అండ్‌బీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాపులకనిపర్తి సబ్‌స్టేషన్ నుంచి తీగరాజుపల్లి, సోమ్లాతండా వరకు సుమారు 6 కిలోమీటర్ల దూరంలో 60కి పైగా గుంతలు తేలి ప్రయాణం నరకప్రాయంగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతల్లో ప్రయాణించడం వల్ల వాహనాలు సైతం దెబ్బతింటున్నాయని, నడుం నొప్పితో బాధపడుతున్నామని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతల్లో ప్యాచ్ వర్క్‌ను నాణ్యతగా చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

ప్యాచ్‌వర్క్ చేయిస్తాం..

మండల పరిధిలోని ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి గుంతలు తేలి ప్రమాదకరంగా ఉన్నది వాస్తవమే. త్వరలో బీటీ ప్యాచ్ వర్క్ చేయించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

– సుమలత, ఆర్అండ్‌బీ, ఏఈ

గుంతల్లో మొరం పోయించాం..



రోజు వందల సంఖ్యలో బస్సులు, లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాలు వెళ్లే ప్రధాన రహదారి గుంతలు పడి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గుంతలు తెలియక పలువురు ద్విచక్ర వాహనదారులు అందులో పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ఇది చూడలేక గుంతల్లో మొరం పోసినం. పోసిన మట్టి కొట్టుకునిపోయి గుంతలు అలాగే ఉన్నాయి. అధికారులు స్పందించి గుంతలు పడినచోట బీటీ పోయించాలి.

–సంగిశెట్టి రాములు, రైతు, ఆశాలపల్లి

గుంతలు పూడ్చాలి



రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అసలే మలుపులున్నాయి. దీనికి తోడు అడుగులోతు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో బండ్లపై పోయేటోళ్లు పడిపోతున్నారు. ఇటీవల వరంగల్‌కు చెందిన భార్యభర్తలు గుంత తెలియక అందులో దిగిఎక్కుతూ పడిపోగా గాయపడ్డారు. ఇలాంటివి ప్రమాదాలు జరగకుండా గుంతలను వెంటనే పూడ్చివేయాలి. లేదా రోడ్డును పూర్తిగా మరమ్మతు చేయాలి.

– బొల్లబోయిన రవి, రైతు

సీనియర్ సిటిజన్లకు అండగా ఉంటా..

- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట : సీనియర్ సిటిజన్లకు ఎల్లప్పుడు అండగా ఉంటానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆదివారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి చేసి సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారి సమస్యల పరిష్కరానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్ల కోసం రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అన్ని రకాల వైద్య సదుపాయాలు నర్సంపేట పట్టణంలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. మెడికల్ కళాశాలతోపాటు క్రిటికల్ కేర్ సెంటర్, డయాగ్నస్టిక్ సెంటర్ అందుబాటులో ఉందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లా మనోహర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్కు అందజేత

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డుకు చెందిన పాలకుర్తి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.2లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

వయోవృద్ధుల దినోత్సవం

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో ఆదివారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు నెక్కొండ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గటిక మల్లయ్య ఉసిరకపల్లి నర్సయ్య, కుడికాల దూడయ్య, నాగెల్లి ఉప్పలయ్యను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గటిక మల్లయ్య మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ పోషణ బాధ్యతలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పుట్టస్వామి, గటిక స్వామి పాల్గొన్నారు.

‘గిరిజన బంధు’ ఇవ్వాలి



నర్సంపేట : నియోజకవర్గంలోని లంబాడీల ఆర్థిక స్థితి గతులను దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ యువతీ, యువకులకు గిరిజనబంధు అమలయ్యే విధంగా చూడాలని తేజావత్ వాసు నాయక్, భూక్యా జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో లంబాడీ గిరిజనులు దాదాపు 56వేల ఓటర్లు ఉన్న సింగిల్ కమ్యూనిటీ గల లంబాడీల ఆర్థిక పరిస్థితులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చూడాలని కోరారు.

ఆరు గ్యారంటీల అమలు అసాధ్యం

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు
- బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుకొండ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలంటూ చేస్తున్న మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీతోనే పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చంద్రయ్యపల్లిలో పేద కుటుంబాలకు చెందిన 50 మందికి ప్రభుత్వ స్థలంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో గీసుకొండ మండలం ఎలా ఉందో.. ఇప్పుడు ఉలా ఉందో తెలుసుకోవాలని, అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా లింకు, సీసీ రోడ్లు వేశామన్నారు. గ్రామానికి 12 గృహలక్ష్మి ఇళ్లు మంజూరయ్యాయని, దశల వారిగా పేదలందరికీ ఈ పథకం వర్తించేలా చూస్తామన్నారు. ఆర్డీఓ ఎం.వాసుచంద్ర, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, తహసీల్దార్ ఎండి రియాజుద్దీన్, ఎంపీడీఓ వీరేశం, వైస్ ఎంపీపీ రడం శ్రావ్యభరత్, సర్పంచ్ ఆకుల స్రవంతి, వీరగోని రాజ్‌కుమార్, చల్లా వేణుగోపాల్‌రెడ్డి, వీరాటి లింగారెడ్డి , సర్పంచ్‌లు పూండ్రు జయపాల్ రెడ్డి, బోడకుంట్ల ప్రకాశ్, మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, ఆకుల రుద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా..

ఇది ఇలా ఉండగా తనను ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు ఆహ్వానించలేదని, ఏమని అడిగితే మరచిపోయామని నిర్లక్ష్యంగా చెబుతున్నారని, వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ బీమగాని సౌజన్య విలేకరులకు తెలిపారు.

మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



పార్టీలో చేరిన వారితో దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు హనుమకొండలోని దొంతి స్వగృహంలో ఆదివారం నల్లబెల్లి గ్రామానికి చెందిన ముస్లింలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలకు నిత్యం అండగా ఉంటుందన్నారు. అలాగే నర్సంపేట మండలం ఆకులతండా గ్రామ బీఆర్ఎస్ పార్టీ 1వ వార్డు సభ్యుడు కుక్కట్ల రమకుమారస్వామి, యాదవ సంఘం పెద్ద మనిషి గోపు సాంబయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సాంస్కృతిక పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట : వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్‌లో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో నర్సంపేట గీతాంజలి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థినులు జి.శ్రీనిధి, సహస్ర, చనస్య, కె.శ్రీనిధి, వర్షిక, అక్షిత, నాగశ్రుతి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులను గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్, ఏఓ రాధ, డ్యాన్స్ మాస్టర్ సందీప్,ఉపాధ్యాయులు అభినందించారు.

‘ఎర్రబెల్లి’ని గెలిపించాలి

రాయపర్తి: రానున్న ఎన్నికల్లో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు కోరారు. ఆదివారం మండలంలోని ఊకల్, దుబ్బతండా, బాలాజీతండా, జయరాంతండా(ఎస్) తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

పార్టీ బలోపేతానికి కృషి

రాయపర్తి : పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని బీజేపీ సీనియర్ నాయకుడు కుందూరు భీష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మొరిపిరాలలో బీజేపీ మండల సీనియర్ నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈనెల 4న మొరిపిరాలలో బీజేపీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నర్సంపేట: వీధులను శుభ్రం చేస్తున్న బాధ్యులు



సంగెం: ఆశాలపల్లిలో సర్పంచ్ కిశోర్ తదితరులు



ఖానాపురం: కొత్తూరులో సర్పంచ్ రమ



స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

జిల్లావ్యాప్తంగా పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల సిబ్బంది స్వయంగా చీపుర్లు పట్టి వీధులను, రోడ్లను శుభ్రం చేశారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. దుగ్గొండి పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాష్, సిబ్బందితో కలిసి ఆస్పత్రి ఆవరణలో శ్రమదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నల్లబెల్లి: విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



దుగ్గొండి: పీహెచ్‌సీ ఆవరణలో శ్రమదానం చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాష్



నర్సంపేట: సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో..



నర్సంపేట రూరల్: జిల్లా ఆస్పత్రిలో వైద్యులు



ఖానాపురం: ధర్మరావుపేటలో సర్పంచ్ శ్రుతి



చెన్నారావుపేటలో.. సర్పంచ్ లావణ్య తదితరులు



గీసుకొండ: ధర్మారం ఆలయంలో..

సంక్షిప్త సమాచారం

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ఇజ్జగిరి సుశీల అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. కాగా సుశీల మృతదేహంపై వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, సర్పంచ్ సుంకరి లావణ్యసాంబయ్య, పార్టీ గ్రామఅధ్యక్షుడు సయ్యద్ బషీర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపాధ్యక్షుడు పోలెపల్లి రమేశ్, యూత్ అధ్యక్షుడు నాంపెల్లి లక్ష్మణ్, నాంపెల్లి మల్లయ్య, రాజు తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌కు..

దుగ్గొండి : మండలంలోని రేకంపల్లి సర్పంచ్ ఇమ్మడి యుగంధర్ తండ్రి చేరాలు ఆదివారం మృతి చెందాడు. కాగా, చేరాలు మృతదేహాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. యుగందర్‌ను ఓదార్చారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత



ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటకు చెందిన జగదీశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని 1998–99 పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పరామర్శించారు. స్నేహితుడి పిల్లల పేర్లపై రూ.1.10లక్ష డిపాజిట్ చేసి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి, చేయూతనిచ్చారు. కార్యక్రమంలో సుధాకర్, లక్ష్మణ్ నాయక్, నవీన్, రాంప్రసాద్, జైల్‌సింగ్, కిరణ్, చైతన్య, మమత, స్వప్న, రాజేష్, కుమారస్వామి, యుగేందర్, రాజేందర్, శోభన్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుడి కుటుంబానికి..




దుగ్గొండి : మండలంలోని నాచినపల్లికి చెందిన జీపీ కార్మికుడు బోయిన ఐలయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులకు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఆదివారం పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో జంగ రాజిరెడ్డి, కంచరకుంట్ల నర్సింహారెడ్డి, కొత్తపల్లి నర్సయ్య, బైరెడ్డి సుఖజీవన్‌రెడ్డి, చెన్నూరి అచ్చిరెడ్డి, బండారి రఘుపతి, కన్నెబోయిన సుమన్, రవి ఉన్నారు.

ఎంపీపీకి పరామర్శ

రాయపర్తి : ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి ఇటీవల మృతిచెందగా ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్‌రావు ఆదివారం ఎంపీపీని పరామర్శించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కొత్తూరు గ్రామానికి చెందిన రైతుబంధు జిల్లా డైరెక్టర్ మందాటి సుదర్శన్‌రెడ్డి తండ్రి సోమిరెడ్డి మృతిచెందగా సుదర్శన్‌రెడ్డిని పరామర్శించారు.

నివాళి



నర్సంపేట : ప్రజా ఉద్యమ నాయకుడు, హక్కుల నేత బొజ్జ తారకం వర్ధంతిని ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జ తారకం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో షేక్ జావిద్, కాసుల రవికుమార్, గండు స్వామి, గునిగంటి ఈశ్వర్ పాల్గొన్నారు.

న్యాయవాది మృతికి నివాళి

నర్సంపేట రూరల్ : నర్సంపేట కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వర్తిస్తున్న కల్లెపల్లి సుధాకర్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. ఆయన మృతదేహంపై నర్సంపేట సీనియర్ సివిల్ కోర్టు జడ్జి సాయికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, వరంగల్ బార్ అసోసియేషన్ కార్యదర్శి పసుల యాకస్వామి, సీనియర్ న్యాయవాదులు తండ సారంగపాణి, దాసి రమేష్, రహిమొద్దీన్, మోటూరి రవి, జన్ను మహేందర్, పుట్టపాక రవి, సిలువేరు కిరణ్ కుమార్, బొట్ల పవన్, అశోక్, రమేష్, అజయ్, వేణుగోపాల్‌రెడ్డి, శివ, సూరయ్య, సాంబయ్య, వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌కు నివాళులర్పించారు.

పార్టీ గెలుపునకు కృషి చేయాలి

పర్వతగిరి : బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ అరూరి విశాల్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. అనంతరం వాహనాలకు బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో స్టిక్కర్లు అంటించారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

నర్సంపేట : నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు శివకోటి కోరారు. ఈ మేరకు పట్టణంలో జనసేన పార్టీ కార్యకర్తల భద్రత, భరోసా కోసం రూ.50వేల ప్రమాద బీమా, రూ.5లక్షల జీవిత బీమాతో కూడిన క్రియాశీలక సభ్యత్వ కిట్లను ఆదివారం అందజేశారు. నర్సంపేట నియోజకవర్గంలో దాదాపు 300మంది కార్యకర్తలు రూ.500 చెల్లించి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పి.చంద్రశేఖర్ (A.C.O): 8074606274

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com